జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
శుక్రవారం 17, జనవరి 2025 పేజీలు 7



## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సమన్వయంతో చర్యలు చేపట్టాలి




జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

7లో..

# కొత్తకొండ వీరన్న సన్నిధిలో కిక్కిరిసిన భక్తులు



భీమదేవరపల్లి జనవరి 16 ప్రజా జ్యోతి ...తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన వీరభద్ర దేవస్థానం నందు శరభ శరభ వీరభద్ర నామస్మరణతో కొత్త కొండ వీరభద్ర దేవాలయ ప్రాంగణం కిక్కిరిసిన భక్తులతో మార్మోగింది. నిబంధనలు పాటిస్తూ భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. గురువారం భక్తులు అధిక సంఖ్యలో రావడంతో దేవాలయ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి.

6లో..

# 6 నెలలైనా అందని న్యాయం..!

- ఐఎంఏ సమక్షంలో తప్పు ఒప్పుకున్న బంధన్ హాస్పటల్..!
- ఎక్స్పర్ట్ కమిటీ రిపోర్ట్ కోసం వేచి చూస్తున్న బాధితుడు కృష్ణ
- అధికారులు వేగంగా న్యాయం చేయకపోతే జర్నలిస్టులందరం ఏకమై న్యాయ పోరాటం చేపడతాం
- వరంగల్ జిల్లా టీఎస్ జేయూ యూనియన్

వరంగల్ సిటీ, జనవరి 16 (ప్రజాజ్యోతి): బంధన్ హాస్పిటల్ బాధితుడు జర్నలిస్టు కృష్ణకు జరిగిన అన్యాయంపై త్వరితగతిన విచారణ చేపట్టి న్యాయం చేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జేయూ) అఫిలియేటెడ్‌షూ నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్- ఇండియా(ఎన్ యూజే-ఐ) నాయకులుషతెన్నారు. గురువారం నగరంలోని రోటరీ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీఎస్ జేయూ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఎలాంటి ఒత్తిడి లేకుండా పూర్తి స్థాయిలో జర్నలిస్టు కృష్ణకు జరిగిన అన్యాయంపై అధికారులు విచారణ చేపట్టి బాధితుడికి న్యాయం చేయాలని కోరారు.

5లో..



# (2004-05 టెన్త్ బ్యాచ్)...అపూర్వ ఆత్మీయ సమ్మేళనం..!





**-ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం..**
**-సంగెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ ను బహుకరించిన పూర్వ విద్యార్థినీవిద్యార్థులు**

**సంగెం,(ప్రజాజ్యోతి):** ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు,చిలిపి పనులు కష్టం,సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేది ఒక స్నేహం మాత్రమే..ఆనందం,బాల్యం,స్మృతులు,కరచాలనాలు,చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచిపోయి చిన్నపిల్లల కేరింతలతో "సంగెం మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల"ఆవరణం ఒక్కసారిగా కోలాహలంగా మారింది.ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.సంగెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది.రెండు దశాబ్దాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు,ఎక్కడెక్కడో స్థిర పడినవారు కొందరు,ఉద్యోగాల్లో కొందరు,సహధర్మచరిణిలుగా కొందరు,వివిధ స్థితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది.ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు పాటలు అలరించాయి.అనంతరం పూర్వ విద్యార్థులు చదువుకున్న పాఠశాలకు ఒక కంప్యూటర్ ను అందించారు.పూర్వ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పొద్దు పోయే వరకు గడిపి బరువెక్కిన హృదయాలతో ఎవరి గమ్య స్థానాలకు వారు కదిలారు.ఈ కార్యక్రమంలో గురువులు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రజాజ్యోతి ములుగు జిల్లా క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**



ప్రజాజ్యోతి దినపత్రిక ములుగు జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రజాజ్యోతి ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎనగందుల శంకర్ ఆధ్వర్యంలో గురువారం ములుగు జిల్లా ఫారెస్ట్ అధికారి కార్యాలయంలో జిల్లా అటవీ శాఖ అధికారి (డిఎఫ్ఓ) రాహుల్ కిషన్ జాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ మాట్లాడుతూ..ప్రజా జ్యోతి దినపత్రిక ప్రజాసమస్యలను వెలికి తీసి పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. పత్రికలు విలువలను కాపాడుకుంటూ ప్రజల మన్ననలు పొందుతూ మనుగడ సాగించాలని సూచించారు.పత్రిక విలేకరులు పత్రికల విలువలను కాపాడుకుంటూ వృత్తిని కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు ఫారెస్ట్ రేంజ్ అధికారి డోలి శంకర్, లయన్స్ క్లబ్ సెక్రటరీ, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి చుంచు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు వైద్యులు నిత్యం అందుబాటులో ఉండాలి

**సామాజిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**
**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా షేక్జి**



**పాలకుర్తి జనవరి 16 ( ప్రజా జ్యోతి )** పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రోగులకు నిత్యం వైద్యులు అందుబాటులో ఉండి సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఓపీ బ్లాక్ ను పరిశీలించి, ఓపీ సేవలను మరింతగా పెంచాలని,ఓపీ, తదితర వివరాల రిజిస్టర్లను తనిఖీ, రిజిస్టర్లను సరైన విధంగా నిర్వహించాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు వైద్యులు, నర్సులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని,రోగులకు సక్రమంగా చేస్తులు నిర్వహించాలని, చికిత్స, మందులు సమయా నుగుణంగా ఇవ్వాలని ఆదేశించారు. వైద్యులు, నర్సులు, సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి అలసత్వం వహించరాదని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ఆరోగ్య కేంద్రంలో సరిపడా అన్ని వసతులు, వైద్య పరికరాలు, ఔషధ నిల్వలు ఉండేల, రోగులకు పుష్య హారం అందించాలని తెలిపారు రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించిన సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కలెక్టర్ తో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ రాకేష్ సంబంధిత అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు

**రాయపర్తి, జనవరి 16, ప్రజా జ్యోతి.**



రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు జనగామ జిల్లా వడ్లకొండ గ్రామం ఎస్. ఆర్ . ఫంక్షన్ హాల్లో గురువారం తన వద్ద పి. ఏ .గా పని చేస్తున్న కొలనుపాక పరమేశ్వర్ కూతురు ప్రిన్స్ మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారి ని ఆశీర్వదించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎస్.ఆర్.ఆర్. ఫౌండేషన్ ప్రతినిధులు మరియు రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సోషల్ మీడియా అధ్యక్షుడు అశ్రఫ్ పాషా,యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మరిపెడ,జనవరి16(ప్రజాజ్యోతి)**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ప్రజ్ఞా పాఠశాలలో గురువారం 1997-98 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఆరు నుంచి పదో తరగతి వరకు చదివిన విద్యార్థులు 27 ఏళ్ల తర్వాత ఒక్కచోట కలుసుకుని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు.చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చదివిన బడి,పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు.నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ,చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు.ఈ సదర్భంగా తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం జరుగుతున్న సమయంలో ఒక దివ్యాంగుడు నాకు ట్రై సైకిల్ కావాలని అడగగానే పూర్వ విద్యార్థినీ విద్యార్థులు గంట్ల సజిత రెడ్డి, శోభారాణి,సురేందర్ రెడ్డి,సరిత,వెన్నె సరిత,హమీద్ కలిసి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.ఉపేందర్ రెడ్డి,రాంరెడ్డి, నాగార్జున,యాదయ్య, రామచంద్రయ్య,ప్రతాప్ సింగ్,కే ఉపేందర్ రెడ్డి మరియు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం కోసం కేంద్ర మాజీ మంత్రి జయపాల్ రెడ్డి కృషి మరువలేనిది

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**పాలకుర్తి జనవరి 16( ప్రజా జ్యోతి)** కేంద్ర మాజీ మంత్రి జయపాల్ రెడ్డి 83 వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే మామిడాల యశ్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి జయపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర మాజీ మంత్రి జయపాల్ రెడ్డి ఎంతో గొప్పవారని, వారి రాజకీయ జీవితంలో ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, ఏఎంసి మాజీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ ఎంపీపీ యాక సోమయ్య,, శ్రీనివాస్,నల మాస రమేష్, యాకయ్య, ఆదినారాయణ, దాదపాక భాస్కర్, గోనె మహేందర్ రెడ్డి, నారగోని ఎల్లయ్య, మనమ్మ, సంగి వెంకన్న, మహిళలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నేడు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడి రాక

**వరంగల్ సిటీ, జనవరి 16 (ప్రజాజ్యోతి):**

షెడ్యూల్డ్ కులాల పరిరక్షణకు నియమించబడిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ నేడు (శుక్రవారం) వరంగల్ నగరానికి రానున్నారని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద నేడొక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీలకు కల్పించిన హక్కులు, రక్షణ అమలు, బాధితుల కుటుంబానికి చెల్లించే బకాయిలపై కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మ. 2 గం.లకు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని తదుపరి మీడియా ప్రతినిధులతో నిర్వహించే సమావేశం (ప్రెస్ మీట్)లో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు.



# నూతన ఎస్ఐ తో వరంగల్ వాయిస్, పిసిడబ్ల్యూ క్యాలెండర్ ఆవిష్కరణ

**టేకుమట్ల జనవరి 16 ప్రజాజ్యోతి న్యూస్ :** టేకుమట్ల నూతన ఎస్ఐ దాసరి సుధాకర్ తో మండల జర్నలిస్ట్ సురేష్ యాదవ్, ఆకునూరి సతీష్ ల ఆధ్వర్యంలో వరంగల్ వాయిస్ పత్రిక, పిసిడబ్ల్యూ న్యూస్ పత్రిక క్యాలెండర్ ని ఆవిష్కరణ చేశారు.ఈ సమావేశంలో ఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ వరంగల్ వాయిస్ పత్రిక,పిసిడబ్ల్యూ న్యూస్ పత్రికలు నిజాలు నిర్భయంగా రాస్తూ రోజురోజుకి ప్రజలకి దగ్గర అవ్వాలని.పత్రిక మిత్రులు అందరూ ప్రజలకు,నాయకులకు మరియు అధికారులకు మధ్యవారధిల వ్యవహరిస్తూ నిజాలు నిర్భయంగా రాయాలి అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొయ్యల చిరంజీవి,మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నరేష్,ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్,నరేశ్ సురేందర్,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేయుటకు సహకరించాలి



**తాసిల్దార్ ఎం. శ్రీనివాస్.**
**కొత్తూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాలు అమలు కు ఫీల్డ్ విజిట్.**
**రాయపర్తి, జనవరి 16, ప్రజా జ్యోతి.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో క్షేత్రస్థాయి అమలు చేయాలని ఉద్దేశంతో శుక్రవారం అధికారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా నేడు పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు క్షేత్రస్థాయిలో అమలు చేయడం కొరకు గురువారం మండలంలోని కొత్తూరు గ్రామంలో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక మండల తాసిల్దార్ శ్రీనివాస్ , ఏ.పీ.ఓ కుమారస్వామి,ఈ .ఓ.పి ఆర్ అండ్ డి. కూచన ప్రకాష్ , ఏ ఈ ఓ రాజేష్



,గ్రామపంచాయతీ కార్యదర్శి ఆస్మా కారోబార్లు పాల్గొని గ్రామస్థాయిలో ఫీల్డ్ విజిట్ సర్వేన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలను ఈనెల 21 నుండి రెవెన్యూ గ్రామాల వారిగా గ్రామసభలను నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందని గ్రామ ప్రజలు అందుబాటులో ఉండి సరియైన సమాచారాన్ని అందించాలని వారు కోరారు. పథకాల అమల్లో ఎలాంటి పైరవీలకు తావుండ రాదని గ్రామసభల్లో అర్హులైన వారికే పథకాలు అందేట్లు చూడాలని, ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేయుటకు సహకరించాలని, వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ తాజా ఎంపిటిసి కందికట్ల రాజయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందికట్ల యాకయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదాటి సుదర్శన్ రెడ్డి, నరసింహారావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆపద్బాంధవుడు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి, జనవరి 16 ప్రజా జ్యోతి.**

పేద ప్రజలను కష్టసుఖాల్లో పాలు పంచుకొని పేద ప్రజల పాలిట ఆపద్బాంధవుడిలా ఎస్ .ఆర్. ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదుకుంటున్నారని అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు ఐత సంపత్ అన్నారు. గురువారం వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన జలగం లావణ్య రవి దంపతుల కుమారుడు అన్వేష్ ఊపిరితిత్తులు, కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ వెంటిలేటర్ పైన చావుబతుకుల మధ్య చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఆయన గురువారం అన్వేష్ వైద్య ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారని



అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు సంపత్ అన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# తీన్మార్ మల్లన్న పుట్టినరోజు భూపాలపల్లిలో మెగా రక్తదాన శిబిరం ఉచిత కంటి పరీక్షలు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 17**

భూపాలపల్లి జిల్లా తీన్మార్ మల్లన్న గారి పుట్టిన రోజును పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లా తీన్మార్ టీమ్ ప్రెసిడెంట్ కొటం రవి పటేల్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్త శిబిరము మరియు కంటి పరీక్షల కార్యక్రమన్ని నిర్వహించారు.. 50 మందికి పైగా మల్లన్న అభిమానులు రక్త దానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు వందలాది మంది ప్రజలు ఉచిత కంటి పరీక్షలు చేయించుకున్నారు ఈ కార్యక్రమానికి తీన్మార్ టీమ్ స్టేట్ ప్రెసిడెంట్ రజిని కుమార్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈకార్యక్రమంలో రవి పటేల్ గందు కరుణాకర్ పటేల్ తీన్మార్ టీం సభ్యులు పాల్గున్నారు.



# ట్రాక్టర్ పై నుండి పడి వ్యక్తి మృతి

**వెంకటాపురం,జనవరి 16 (ప్రజాజ్యోతి) :**



ములుగు జిల్లా వెంకటాపురం మండలం గురువారం సాయంత్రం ట్రాక్టర్ కిందపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆ గ్రామంలో విషాదం నింపింది.వివరాలు ఇలా ఉన్నాయి.మండల కేంద్రంలోని ఉప్పెడు గొల్లగూడెం గ్రామానికి చెందిన యాదండ్ల.దుర్గాప్రసాద్ (26)తన సొంత ట్రాక్టర్ ను డ్రైవింగ్ చేసుకుంటూ వెళుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారి అదే ట్రాక్టర్ కింద పడటంతో రెండు కాళ్లు ఛిద్రమై తీవ్ర గాయాలయ్యాయి.అధికంగా రక్తస్రావం అవుతుండడంతో క్షతగాత్రున్ని హుటా హుటిన108 అంబులెన్స్ సహాయంతో వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.వైద్యులు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం హాస్పటల్ కు పంపించడం జరిగింది.వెంటనే పరిశీలించిన డాక్టర్లు దుర్గాప్రసాద్ మరణించినట్టు ధ్రువీకరించారు.అక్కడినుండి మృతదేహాన్ని వెంకటాపురం వైద్యశాలకు తీసుకురావడం జరిగింది.పోస్టుమార్టం చేసిన అనంతరం బాడిని కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని వైద్యులు తెలిపారు.విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.మరణ వార్త తెలిసిన ఉప్పెడు గొల్లగూడెం గ్రామస్తులు అధిక సంఖ్యలో హాస్పిటల్ కి చేరుకున్నారు.కుటుంబ సభ్యుల రోదనలతో ఆసుపత్రి ప్రాంగణమంతా విషాదంతో నిండింది.

## మృతుని కుటుంబానికి పలు పార్టీ నాయకుల పరామర్శ

**టేకుమట్ల జనవరి 16 ప్రజాజ్యోతి న్యూస్**



టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామనికి చెందిన బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసి మెంబర్ సంగి రవి తండ్రి సంగి రత్నం మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి భూపాలపల్లి జిల్లా ఇంచార్జి అంబాల చంద్రమౌళి మాదిగ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొన్నం బిక్షపతిగౌడ్, దుబ్యాల గ్రామానికి చేరుకొని పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సంగి రవి,బిక్కినేని సంపత్ రావు,పోలుదాసరి రాజేశం,మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా నాయకులు అంబాల అనిల్ కుమార్,మాదిగ,జిల్లా నాయకులు కన్నూరి సారయ్య మాదిగ, టేకుమట్ల మండలం అధ్యక్షులు పొరనంది బుచ్చయ్య మాదిగ , ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు రేణిగుంట్ల శంకర్ మాదిగ , టేకుమట్ల మండల ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ,టేకుమట్ల మండల ఉపాధ్యక్షులు బోయిన కిష్టయ్య పాల్గొన్నారు.

## కోటగుళ్ళ లో
## భూపాలపల్లి ఎస్ఐ సాంబమూర్తి ప్రత్యేక పూజలు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 17**

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గురువారం భూపాలపల్లి ఎస్ఐ మచ్చ సాంబమూర్తి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆయనను సాదరంగా ఆహ్వానించి పూజ కార్యక్రమా లు నిర్వహించా రు. అనంతరం కోట గుళ్ళు పరిరక్షణ కమిటి ఆధ్వర్యంలో అర్చకులు నాగరాజు ఘనంగా సన్మానించి ఆశీర్వచనా లు తీర్థప్రసాదాల ను అందజేశారు.



# తెలంగాణ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

**వరంగల్ సిటీ, జనవరి 16 (ప్రజాజ్యోతి):** ఎంజీఎం ఆసుపత్రి నందు నాలుగవ తరగతి కేంద్ర సంఘం సహా అధ్యక్షులు దాస్య నాయక్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంజీఎం సూపరిండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సూపరిండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఎంజీఎం ఆసుపత్రిలో నాలుగవ తరగతి ఉద్యోగులు చేస్తున్న సేవల వలన పేషెంట్లకు సకాలంలో వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. అదేవిదంగా నాలుగవ తరగతి ఉద్యోగులు ఎంజీఎం కు వచ్చే పేద ప్రజలకు మానవియ కోణంలో సహాయం చేయాలని కోరారు. క్లాస్ ఫోర్త్ రాష్ట్ర సహా అధ్యక్షులు ఎల్ దాస్య నాయక్ మాట్లాడుతూ నాలుగవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సూపరిం డెంట్ కృషి చేయాలని కోరారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ మాట్లాడుతూ జిల్లాలోని అందరు ఉద్యోగులు కలిసి మెలిసి ఉండి తమ సమస్యలతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి కూడ కృషి చేయాలని కోరారు. ఆసుపత్రి ఏడి ఎండి ఇస్మాయిల్,



తెలంగాణ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు సాంబయ్య , భానుప్రకాష్, మల్లేశం, టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా కార్యదర్శి గాదె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సిటీ అధ్యక్షులు శంకేశి రాజేష్ ,జిల్లా బాధ్యులు దుర్గారావు, సత్యనారాయణ, వంశిదర్ బాబు, నాగేశ్వరావు, కిషన్, క్లాస్ ఫోర్త్ సంఘం జిల్లా బాధ్యులు లక్ష్మీకాంతం, విజయ్, మనిల, శ్రీకాంత్, సంతోష్, రమణ, అజయ్, రాజేంద్ర ప్రసాద్, మురళి, మదు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

**– టి.ఎస్.జె.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్**

**వరంగల్ సిటీ, జనవరి 16 (ప్రజాజ్యోతి):** వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ (టీఎస్ జేయు), అఫిలియేటెడ్ టు నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్(ఏన్ యు జె ఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ అన్నారు. గురువారం నగరంలోని ఫోర్ట్ రోడ్డులో గల రోటరీ క్లబ్ లో టీఎస్ జె యు వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అనిల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల సాధనకై టీఎస్ జేయు పోరాడుతుందని అన్నారు. ప్రధానంగా జర్నలిస్టులకు నివేశ స్థలాలు, గృహాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్స్, ఇతర సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. జర్నలిస్టుల అభ్యున్నతే టీఎస్ జె యు ప్రధాన ధ్యేయమని అనిల్ ఈ సందర్భంగా తెలిపారు. జాతీయ, రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు త్వరలోనే టీఎస్ జెయు వరంగల్ జిల్లా నిర్వహించే తమ కార్యచరణను తెలియపరుస్తామని అన్నారు. అదేవిధంగా జిల్లా



కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పలు రకాల ప్రజా ప్రయోజనార్ధ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, కార్యవర్గ సభ్యులు బత్తుల సత్యం, లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు, నీరుటి శ్రీహరి, నాగపురి నాగరాజు, ఈద శ్రీనాథ్, అశోక్, ఎన్ యు జె ఐ జాతీయ కమిటీ సభ్యులు ఉప్పల రామచందర్, టీఎస్ జేయు స్టేట్ కమిటీ సభ్యులు రావుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పథకాల అమలుకు పకడ్బందీగా సర్వే నిర్వహించాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 16** పథకాల అమలుకు పకడ్బందీగా సర్వే నిర్వహించాలని క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే సరళిని పరిశీలించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం ఆయన గణపురం మండలంలోని కుందూరుపల్లి గ్రామంలో సర్వే ప్రక్రియను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు, ఇందిరమ్మ ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపిక నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాల అమలుకు సర్వే ప్రారంభం అయినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ సర్వేలో



భాగంగా పర్యవేక్షణకు అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించగా, విచారణా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను సేకరిస్తున్నాయని ఆయన వివరించారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతు భరోసా సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్ సిబ్బందిని అభినందించారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొసం తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేస్తున్నట్లు తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్య వస్తుందా వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు. 16 నుండి 20 వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. గణపురం మండలంలో 691 మంది నూతన రేషన్ కార్డుల కొరకు సమగ్ర కుటుంబ సర్వేలో నమోదు అయ్యారని తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్, ఏఈఓ కళ్యాణ్, ఆర్ఐ రహ్మద్ పాషా, పంచాయితీ కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్, సర్వేయర్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి పరామర్శ



**టేకుమట్ల జనవరి 16 ప్రజాజ్యోతి న్యూస్**

టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన 1992-93 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన బోయిని సమ్మయ్య తండ్రి బోయిని లాలయ్య ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న సమ్మయ్య స్నేహితులు సమ్మయ్య కుటుంబాన్ని పరమర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తీగల మహేందర్ రావు,తోడేటి రవీందర్,బండి రవీందర్,నాంపల్లి వీరేశం,గంధం రాజనర్సు,కాసగాని మహేందర్,బోయినీ తిరుపతి,ఎడ్ల కొమురయ్య పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**టేకుమట్ల జనవరి 16 ప్రజాజ్యోతి న్యూస్ .**



మండలంలోని రాఘవరెడ్డి పేట గ్రామంలో హైస్కూల్లో జరిగిన 2010-2011 వ బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో అందరూ ఒక చోట చేరి విద్యార్థి దశలో కలిసి ఉన్న జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్యను బోధించిన గురువులను సన్మానించారు. ఉపాధ్యాయులు దేవేందర్,ఇంద్రాదేవి, రఘుపతి,రవి, విద్యార్థులు పవన్ కళ్యాణ్,రాజకుమార్, వెంకటేష్,వీణ,నిరోషా, అర్చన,హరీష్, సాయి, నాగరాజు,జయంతి, మమత,వెంకటేష్, రాజు, రజిత,శ్రావణి,కావ్య, శైలజ, లావణ్య, వెంకటేష పాలుగోన్నారు.

# నేడు తిమ్మాపురంలో మెగా ఉచిత వైద్య శిబిరం




**–మేడికేర్ జనరల్ హాస్పటల్ ఆద్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలి**

**–తిమ్మాపురం వివేకానంద యూత్ అసోసియేషన్**

**సంగెం,(ప్రజాజ్యోతి):** మండలంలోని తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం రోజున "వివేకానంద యూత్ అసోసియేషన్" ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు యూత్ సభ్యులు తెలిపారు.మేడికేర్ జనరల్ హాస్పటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిబిరంలో గుండె వైద్య నిపుణులు,స్త్రీల వ్యాధుల నిపుణులు,జనరల్ వైద్య నిపుణులు పరీక్షలు జరుపనున్నారన్నారు. పీ,షుగర్,థైరాయిడ్కు సంబంధించిన పరీక్షలు,గుండె వ్యాధికి సంబంధించి ఈసీజీ,ఎకో పరీక్షలు,జనరల్ చెకప్ చేస్తారన్నారు. అవసరమైన వారికి నెలకు సరిపడా మందులు ఇస్తారన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే ఈ శిబిరంలో పాత మందుల చీటి,టెస్ట్ రిపోర్టులు ఉంటే వైద్యులకు చూపించేందుకు తీసుకురావాలని వారు సూచించారు,

# బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం: బిఆర్ఎస్ శ్రేణులు

**డోర్నకల్ జనవరి 16 (ప్రజాజ్యోతి)**

డోర్నకల్ మండలంలోని చిలుకోడు గ్రామానికి చెందిన రెండ్ల కోటేష్ ఇటీవల కాలంలో బైక్ యాక్సిడెంట్ లో ఎడమ కాలికి ఫ్యాక్చర్ అవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించడానికి చిలుకోడు బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కాడెం బాబు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ఐక్యతగా కలిసి ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా మేమున్నామంటూ భరోసాని ఇచ్చారు.రానున్న స్థానిక ఎన్నికల్లో విజయ డంక మోగించేది టిఆర్ఎస్ పార్టీ అని వారు జోస్యం చెప్పారు. రేవంత్ రెడ్డి మాటలు ఉత్తమాటలేనని మాటలు చెబుతూ కాలం గడుపుతున్నారని 420 హామీలల్లో పట్టుమని పది కూడా నిర్వహించలేని దుస్థితిలో ఉన్నారని వారు తెలిపారు.ఏ ఒక్క మాట గ్యారెంటీ లేదని రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని వారు దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాయల వెంకటేశ్వరావు, రాయల



నరేష్,నుకల ఉపేందర్, మాజీ ఉపసర్పంచ్ జర్పుల వెంకన్న, యువజన నాయకుడు రమన బోయిన రాజు , సమ్మెట శ్రీనివాస్,దేశిని ఉపేందర్, బాధరబోయిన నాగన్న,కాడెం ప్రశాంత్,కోట శ్రీనివాస్, దాడిగల సుధాకర్,అవనగంటి నాగరాజు,రాములు,మంద వెంకన్న, కిరణ్,రాములు,బంక నగేష్,వెంకన్న,వీరన్న తదితరులు పాల్గొన్నారు

# మానుకోట ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్రను జయప్రదం చేయండి

**గార్ల,జనవరి 16(ప్రజా జ్యోతి)**

ఉద్యమకారులంతా ఏకమై ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్రను జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరం ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ కోమట్రాజు జగదీష్ పిలుపునిచ్చారు. ఈ నెల 19న మానుకోటలో అనం తారం నుండి అమరవీరుల స్థూపం వరకు నిర్వహించనున్న మహాపాదయాత్రను ఉద్యమకారులంతా ఏకమై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం గార్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మలిదశ ఉద్యమంతో పార్టీలకు అతీతంగా ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రాణంపోసిన ఉద్యమకారులంతా ఏకమై వారి ఆత్మగౌరవం కోసం, సాధించిన రాష్ట్రంలో వారి హక్కులకోసం మరోమారు ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని అందరూ ఏకం అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. కేసీఆర్ ను నమ్మి చావుతో



సైతం పోరాడి ఉద్యమించి రాష్ట్రాన్ని సాధించి అప్పగిస్తే వారి స్వలాభాలకు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకపోగా ఉద్యమకారులను మోసం చేసారని ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లి బాబు, రుక్మారావు, ప్రశాంత్ ,సతీష్,శీను,తొలి దశ ఉద్యమకారుడు శివాజీ పాల్గొన్నారు.

# వ్యవసాయ భూములు, రేషన్ కార్డుల సర్వేను త్వరగా పూర్తి చేయాలి

**సర్వేలో తప్పుడు వివరాలను నమోదు చేస్తే పూర్తి బాధ్యత అధికారులదే**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా**

పాలకుర్తి జనవరి 16 ( ప్రజా జ్యోతి) గ్రామలలో వ్యవసాయ యోగ్యమైన భూముల, ప్రజా పాలనలో దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్ధిదారుల వివరాలను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. గురువారం మండలంలోనిలక్ష్మీనారాయణ పురం గ్రామంలో సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుల దరఖాస్తు నిరంతర ప్రక్రియ అని వ్యవసాయానికి యోగ్యమైన భూములను సమగ్రంగా పరిశీలించి నమోదు చేయాలని తెలిపారు. వ్యవసాయ భూములలో ఇండ్ల నిర్మాణాలు చేపడితే వాటిని తొలగించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.విధుల్లో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని సర్వేలో వివరాలు నమోదు చేసే



క్రమంలో తప్పుడు వివరాలను నమోదు చేస్తే ప్రభుత్వం తీసుకునే చర్యలకు అధికారులు బాధ్యత వైస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి వసంత, తాహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, ఆర్ఐ రాకేష్, గ్రామ కార్యదర్శి జిలకర రేణుక, ఫీల్డ్ అసిస్టెంట్ బోడిగె కాటంరాజు, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు బండిపెల్లి మణేమ్మ, కారోబార్ గుండెవేని కుమార స్వామి గ్రామస్తులు పాల్గొన్నారు.

# 6 నెలలైనా అందని న్యాయం..!

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే బాధితుడు హన్మకొండ డీఎంహెచ్ఓ, తెలంగాణ స్టేట్ ఐఎంఏ, వరంగల్ ఐఎంఏ, తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ లలో ఫిర్యాదు చేసిన విషయం అందరికి తెలిసిందే. అయితే సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ వృత్తిలో ఉన్న బాధితుడు కృష్ణకే న్యాయం కోసం ఇన్ని నెలలుగా పోరాటం చేస్తుంటే స్పందించని అధికారులు, ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందోనని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు న్యాయబద్ధంగా వేగవంతంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్- ఇండియా(ఎన్ యూజే-ఐ) నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాం చందర్, టీఎస్ జేయూ వరంగల్ జిల్లా అధ్యక్ష,




కార్యదర్శులు కందికొండ మోహన్, అవునూరి కుమారస్వామితో పాటు యూనియన్ కార్యవర్గ సభ్యులు బత్తుల సత్యం, రావుల నరేష్, కృష్ణ, కందికొండ గంగరాజు, నాగపూరి నాగరాజు, ఎడ్ల శ్రీనాథ్, నీరుటి శ్రీహరి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పల్టీలు కొట్టిన ఎస్సై కారు

**భీమదేవరపల్లి జనవరి 16 ప్రజా జ్యోతి**

వరంగల్ మిల్స్ కాలనీ ఎస్సై ఘోర ప్రమాదం నుంచి బయటపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. మిల్స్ కాలనీ ఎస్సైగా పని చేస్తున్న సురేష్ కొత్తకొండ వీరభద్ర స్వామి ని దర్శించుకునేందుకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో కొత్తపల్లి శివారులో టిప్పర్ ను తప్పించే క్రమంలో కారు పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఎస్సై క్షేమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

## తృటిలో తప్పిన ప్రమాదం



# ములుగు డిసిసి అధ్యక్షుడు పైడాకుల అశోక్‌ను కలిసిన విద్యుత్ ఉద్యోగుల కార్మిక సంఘం 327 నాయకులు



**- విద్యుత్ ఉద్యోగ కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన అశోక్**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ను హన్మకొండలో ములుగు జిల్లా విద్యుత్ ఉద్యోగుల కార్మిక సంఘం అధ్యక్షుడు దండు రామచంద్రయ్య, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం ఉదయ్ భాస్కర్ ఆధ్వర్యంలో కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం అశోక్ చేతులమీదుగా విద్యుత్ ఉద్యోగుల(ఐఎన్ టియుసి-327)సంఘం ఉద్యోగుల నూతన సంవత్సర క్యాలెండర్,డైరీని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల కార్మిక సంఘం ములుగు జిల్లా కార్యదర్శి గుర్రం ఉదయ్ భాస్కర్, ములుగు డివిజన్ కార్యదర్శి మొగిలి వేణు,ములుగు డివిజన్ కోశాధికారి వెంకట రెడ్డి,సమ్మిరెడ్డి,భాస్కర్ రెడ్డి, కమలాకర్,శ్రీనివాస్,శేషు, శంకర్ లతోపాటు ములుగు డివిజన్ కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి ములుగు జిల్లా క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎఫ్ఆర్ఓ డోలి శంకర్




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ప్రజాజ్యోతి దినపత్రిక ములుగు జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రజాజ్యోతి ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎనగందుల శంకర్ ఆధ్వర్యంలో గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో రేంజ్ అధికారి డోలి శంకర్ చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి డోలి శంకర్ మాట్లాడుతూ..ప్రజాజ్యోతి దినపత్రిక ప్రజాసమస్యలను వెలికి తీసి పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. పత్రికలు విలువలను కాపాడుకుంటూ ప్రజల మన్ననలు పొందుతూ మనుగడ సాగించాలని సూచించారు.పత్రిక విలేకరులు పత్రికల విలువలను కాపాడుకుంటూ వృత్తిని కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు ఫారెస్ట్ అధికారులు,లయన్స్ క్లబ్ సెక్రటరీ,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి మంచు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# “తెలుగు కీర్తి” జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికైన డా.కీర్తి సతీష్

**వరంగల్ సిటీ, జనవరి 16 (ప్రజాజ్యోతి):** వరంగల్ నగరానికి చెందిన డా. కీర్తి సతీష్ కుమార్ తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యారు. సతీష్ కుమార్ గత 32 ఏళ్లుగా సామాజిక, సాంస్కృతిక, కళారంగానికి చేస్తున్న సేవల కృషికి గాను ఈనెల 21 జనవరిన విజయవాడలో నిర్వహిస్తున్న అవార్డ్ ప్రోగ్రామ్ లో ఈ “తెలుగు కీర్తి” ప్రతిభా పురస్కారాన్ని అందుకోనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంకు చెందిన “శ్రీశ్రీ కళావేదిక” సాంస్కృతిక సేవా సంస్థ నుండి అవార్డ్ ను అందుకోనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ సీఈవో డాక్టర్. కతిమండ ప్రతాప్ వారి సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపినారు. వీరు రాబోయే కాలంలో మరిన్ని సేవలు అందించి గొప్పనైన అమోఘమైన అవార్డులు, రివార్డులు అందుకోవాలని పలువురు సామాజిక సేవకులు కోరారు.



# డోర్నకల్ మండలంలో పలువురుని పరామర్శించిన:రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్.

**కార్యకర్తలకు అండగా ఉండి అభివృద్ధికి సహకరిస్తాం**

**డోర్నకల్,జనవరి 16( ప్రజాజ్యోతి)**

డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తామని రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్ సభ్యులు నాయక్ అన్నారు. గురువారం మండలంలోని చిలుకోడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామసాయం వర్ధరెడ్డి ఇటీవలే కాలు ఫ్యాక్చర్ కావడంతో వారిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని తెలిపారు.తదనంతరం అదే గ్రామానికి చెందిన మార్గం వరదయ్యకు మెదడులో బ్లడ్ ప్లాట్ అవడంతో వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. డోర్నకల్ మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు బత్తుల రాజు నానమ్మ వీరమ్మ ఇటీవల స్వర్గస్తులవడంతో వారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్. అనంతరం డోర్నకల్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కాలా సుమేర్ జైన్ నివాసంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ, అదేవిధంగా డోర్నకల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని వారి నివాసంలో లాయర్ రవీందర్ రెడ్డిని పరామర్శించారు. మైనార్టీ బాలికల కళాశాలలో ఫర్నిచర్ కొరకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిత్యం సంక్షేమం కోసం పాటుపడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ప్రజా పాలనలో భాగంగా 26 తారీకు నుండి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సంక్షేమ పథకాల్లో భాగంగా కొన్ని



పథకాలను ప్రవేశపెడుతున్నామని ఆయన అన్నారు. పట్టణ అధ్యక్షులు కాలా సుమేర్ జైన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ ను శాలువాతో ఘన సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో డోర్నకల్ మండల అధ్యక్షులు డిఎస్ జగదీష్, పట్టణ అధ్యక్షులు కాలా సుమేర్ జైన్, మున్సిపల్ చైర్మన్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం,పట్టణ ఉప ఉపాధ్యక్షులు హరికృష్ణ,డోర్నకల్,పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాదా శ్రీనివాస్, కాలా సుశీల్ కుమార్ జైన్,అనంతుల ఉపేందర్ గౌడ్, రెడ్డబోయిన శంకర్, బానోత్ శ్రీనివాస్ నాయక్,మండల మైనార్టీ యూత్ అధ్యక్షులు ఎండి అశ్వక్, మైనార్టీ నాయకులు ఖాదర్ బాబా,ఫరీద్,మున్నా,రామ్ రెడ్డి,దాసరి నాని, సోషల్ మీడియా ఇన్చార్జులు తరుణ్ నాయక్, నవీన్ నాయక్,పందిరి ఉపేందర్,గందసిరి శ్రీకాంత్, బాలబోయిన వీరబాబు,రాగంలజర్,మిర్యాలవీరన్న,అవనగంటి నగేష్,శ్రీరాములు,మల్లేష్,భరత్,సందీప్ . పాల్గొన్నారు



# అంత్యక్రియలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ సోద

**పరకాల, జనవరి 16, ప్రజా జ్యోతి.**

పరకాల మున్సిపాలిటీ పరిధిలోని రాజపేట అంబేద్కర్ సెంటర్ లో నివాసం ఉంటున్న ఏకు రవి కుమారుడు ఏకు ప్రశాంత్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ గురువారం పార్థివదేహానికి పూలమాల వేసి అంత్యక్రియలలో పాల్గొన్నారు. వారితోపాటు స్థానిక కౌన్సిలర్ ఏకు రాజు, కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, యూత్ నాయకులు మచ్చ సుమన్, ఏకు బొబ్బిలి, మేకల దేవరాజ్, మడికొండ చంగల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## హసన్‌పర్తి మండల బిజెపి అధ్యక్షులుగా తిరుపతి యాదవ్ ఎన్నిక

**హసన్ పర్తి,జనవరి-16(ప్రజాజ్యోతి):**



భారతీయ జనతా పార్టీ హసన్ పర్తి మండల అధ్యక్షులుగా హసన్ పర్తి మండల కేంద్రానికి చెందిన మారం తిరుపతి యాదవ్ ఎన్నికయ్యారు. రాష్ట్ర బిజెపి సంస్థాగత ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ ఆదేశం మేరకు వరంగల్ జిల్లా బిజెపి ఎన్నికల అధికారి వేముల నరేందర్ రావు ప్రకటించారు. సంస్థాగత ఎన్నికలలో భాగంగా భారతీయ జనతా పార్టీ ఎన్నికలు నిర్వహించారు. హసన్ పర్తి మండల కేంద్రానికి చెందిన మారం తిరుపతి యాదవ్ గతంలో 66వ డివిజన్ అధ్యక్షులుగా వ్యవహరించారు. ఆయన గతంలో జరిగిన వరంగల్ కార్పొరేషన్ ఎలక్షన్స్ , ఎమ్మెల్సీ ,వర్ధన్నపేట శాసన సభ, వరంగల్ పార్లమెంటు ఎన్నికలలో పార్టీ అభ్యర్థి విజయానికై కృషి చేశారు. ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూ మండల అధ్యక్షులుగా నా నియామకమునకు సహకరించిన బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్ట్ చెన్నూరి రవిని పరామర్శించిన ఎమ్మెల్యే

**హసన్ పర్తి,జనవరి -16(ప్రజాజ్యోతి):**

హసన్ పర్తి మండల కేంద్రానికి చెందిన పాత్రికేయులు చెన్నూరి రవి తండ్రి చెన్నూరి రాజమౌళి రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతిచెందగా గురువారం వారి కుటుంబాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, రాజమౌళి మరణం తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కనపర్తి కిరణ్, వీసం సురేందర్ రెడ్డి, జన్ను రవీందర్, ఆరెల్లి వెంకటస్వామి, పుల్లా రవీందర్, శీలం రమేష్, పెద్దమ్మ నర్సిరాములు, మేకల ఆనంద్, వేల్పుల సాంబయ్య, వల్లాల గంగన్న తదితరులు పాల్గొన్నారు.



# కొత్తకొండ వీరన్న సన్నిధిలో కిక్కిరిసిన భక్తులు

మొదటి పేజీ తరువాయి

ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ , వేలేర్ మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాజీపేట ఏసిపి తిరుమల్,ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ ,ధర్మసాగర్ సిఐ ప్రవీణ్ కుమార్, ముల్కనూర్, వంగర, ఎస్ఐలు సాయిబాబు, దివ్య పర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాటు చేశారు .చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా , ధర్మకర్తలు,దేవాలయ అసిస్టెంట్ కమిషనర్, సి ఎఫ్ ఓ సునీత, దేవాలయ కార్యనిర్వహణాధికారి కిషన్ రావు అర్చకులు సహకారంతో బ్రహ్మోత్సవాల ప్రక్రియ ఘనంగా నిర్వహించారు.దేవాలయ మాజీ చైర్మన్ లు పిడిశెట్టి కనకయ్య, మాడిశెట్టి కుమారస్వామి ,మండల పార్టీ అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య, కొలుగురి రాజు, ఆదరి రవీందర్ ,కంకల సమ్మయ్య, పూదరి రవీందర్, చాడ సత్యనారాయణ రెడ్డి ,కొత్తకొండ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సిద్దమల్ల వెంకటేష్, డైరెక్టర్ కొంగ%శీ%ద సమ్మయ్య, గాజుల సతీష్, లక్ష్మణ్ నాయక్, కోతి రవీందర్, దూడల సంపత్ గౌడ్, కొక్కరకొండ రాజు,గుర్రాల భాస్కర్ రెడ్డి , బుర్ర సమ్మయ్య, రంజిత్ ,కంతుల మోహన్, సిద్దమల్ల రాజమౌళి, అశోక్, రాయిశెట్టి వణేష్, మా రెడ్డి తిరుపతి రెడ్డి, నాగరాజు, అశోక్ ముఖర్జీ, మండల యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్ ,నారగోని నరేందర్ గౌడ్, చంటయ్యపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కంతుల నరేందర్,



అధికారులు ఎంపీడీవో వీరేశం , ఎంపీ ఓ నాగరాజు, దేవాలయ పరిసర ప్రాంతాలలో తమ సిబ్బందిచే పారిశుద్ధ నిర్వహణ నిర్వహించారు . ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ సతీష్ కుమార్ భక్తులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా మంచినీటి సౌకర్యం కల్పించారు. దేవాలయ అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు కంచనపల్లి రాజయ్య, ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, గుడ్ల శ్రీకాంత్ శర్మ,అర్చకులు తాటికొండ వీరభద్రయ్య , సందీప్ శర్మ,, వినయ్ శర్మ ,శరత్ చంద్ర, శివకుమార్ శర్మ, శశాంక్ శర్మ,, గురు ప్రసాద్, శ్రవణ్ శర్మ, రవిశర్మ, తదితరులతో పాటు సిబ్బంది కొండూరు రవీందర్, మల్లారెడ్డి,, శ్రీధర్, రాజేందర్, రాజమౌళి, రాజు తదితరులతో పాటు వివిధ శాఖల అధికారులు నాయకులు తదితరులు హాజరై భక్తులకు సేవలందించారు .





# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సమన్వయంతో చర్యలు చేపట్టాలి




మొదటి పేజీ తరువాయి

**హన్మకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 16, ప్రజా జ్యోతి.**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్ అండ్ బి, పోలీసు, రవాణా, వైద్య ఆరోగ్య, మున్సిపల్, ఇతర శాఖల అధికారులతో డిస్ట్రిక్ట్ రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా శాఖల ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీ కి తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. రోడ్డు సేఫ్టీకి తీసుకోనున్న ముందస్తు చర్యల వివరాలను గురించి వెల్లడిరచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆర్అండ్ బి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను త్వరగా పూర్థి చేయాలన్నారు. కడిపికొండ ఆర్ఓబి నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో గూడెప్పాడు వరకూ కొనసాగుతున్న పనులను పూర్తి చేసేందుకు ఆర్ అండ్ బీ అధికారులు కృషి చేయాలన్నారు. కటాక్షపూర్ వద్ద పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇక వడ్డేపల్లి జంక్షన్ నుండి గోకుల్ నగర్ వరకు సిగ్నల్స్ పనిచేసేవిధంగా, విద్యుత్ లైట్లు వెలిగే విధంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారుల శాఖ గుడిపాడు జంక్షన్ వరకు రోడ్డు పనులను పూర్తి చేయాలి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వడ్డేపల్లి చర్చి సిగ్నల్స్ పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని, విద్యుత్తు లైట్లు వెలిగే విధంగా చర్యలు చేపట్టండి. రోడ్డు విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలి. బ్లాక్ స్పాట్స్ వద్ద చర్యలు చేపట్టాలని, తరచుగా ప్రమాదాలు జరుగుతున్న చోట్ల వాలంటీర్లు లను నియమించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ రోడ్డుప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. యువత ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించే విదంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజు రోజుకు వాహనాల వినయోగం పెరుగుతున్నందున అదేస్థాయిలో ట్రాఫిక్ పెరుగుతుందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా, ప్రయాణిస్తే ఎదురయ్యే ప్రమాదల పట్ల సమాజంలో అవగాహన పెరగాలన్నారు. ట్రాఫిక్ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని. ట్రాఫిక్ అంశాల పట్ల యువతలో చైతన్యం రావాలన్నారు. ప్రమాదాల బారిన పడిన వారిని గోల్డెన్ అవర్ గురించి తెలియాలన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవేర్నెస్ పై అవగాహన కల్పించాలన్నారు. పోలీస్ శాఖ రవాణ, ఆర్టీసీ, ఆర్ అండ్ బి, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రత నియమాలకు సంబంధించి అమలు చేయడంలో అన్ని శాఖల బాధ్యత ఉంటుందని, రోడ్లకు ఇరువైపులా రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మున్సిపల్ శాఖ పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. సమావేశంలో గ్రేటర్వరంగల్ నగరపాలక సంస్థ కమీషనర్ అశ్వినీ తానాజీ వాఖడే, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, అదనపు డి.సి.పి సలిమా, ఆర్అండ్బి ఇఇ సురేష్, ట్రాన్స్పోర్టు, ఆర్.అండ్.బి, పోలీసు శాఖల, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.








## కన్నుల పండుగగా శ్రీ వీరభద్రుని నాగవెల్లి, పుష్పయాగం

**భీమదేవరపల్లి జనవరి 16 ప్రజా జ్యోతి:** తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి నాగవెల్లి, పుష్పయాగం వేద పండితులు తాటికొండ వినయ్ శర్మ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వినయ్ శర్మ మాట్లాడుతూ 9 రకాల పుష్పములచే స్వామివారికి అమ్మవారికి నాగవెల్లి పుష్పయాగం నిర్వహించామన్నారు . గురువారం ఉదయం గణపతి పూజ ,పుణ్యాహవాచనం, మంటప పూజ ,హెూమములు ,హారతి మంత్రపుష్పం ,నిర్వహించారన్నారు . సాయంత్రం ప్రదోషకాల పూజలు నీల లోహిత పూజ ఏకాంత సేవ అష్టదిక్పాలక ప్రయాణం సేవలు నిర్వహించి తొమ్మిది రకాల పుష్పములచే కనుల పండుగగా పుష్పయాగం నిర్వహించినట్లు తెలిపారు .దేవీ దేవతల కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా వసంత మండపంలో నీళ్ల లోహిత పూజ నిర్వహించి నల్లపూసలను అమ్మవారికి ధరింప చేశారు.తదనంతరం పుష్ప ఉత్సవం నిర్వహించారు .సప్త వర్ణాల ఏకాంత సేవ నిర్వహించగా శ్రీ స్వామి వారు తేజో రూపుడై భక్తులకు దర్శనం ఇచ్చారు .ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా , ధర్మకర్తలు,కార్యనిర్వాహణాధికారి కిషన్ రావు ,ఉప ప్రధాన అర్చకులు కంచనపల్లి రాజయ్య, ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, గుడ్ల శ్రీకాంత్ శర్మ, అర్చకులు తాటికొండ వీరభద్రయ్య, రమేష్, సందీప్ ,శివకుమార్ ,శరత్చంద్ర, శ్రావణ్, గురు ప్రసాద్ తోపాటు సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పోలీస్ క్రీడలు...

**వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా.**

**హన్మకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 16, ప్రజా జ్యోతి.**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ మూడవ వార్షిక గేమ్స్ మరియు స్పోర్ట్స్ మీట్ నేటి నుండి ప్రారంభం ఉదయం పది గంటలకు హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో అవుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రకటన తెలియజేసారు. నేటి నుండి మూడు రోజుల పాటు జరిగే ఈ పోలీస్ క్రీడల్లో సెంట్రల్ జోన్, వెస్ట్ జోన్, ఈస్ట్ జోన్ తోపాటు, పోలీస్ అనుబంధ విభాగాలు, ఆర్మడ్ రిజర్వ్ విభాగాలకు పోలీస్ క్రీడాకారులు 12 క్రీడాంశాల్లో పోటీ పడుతారని. ఈ పోటీల్లో విజేతలు నిలిచిన పోలీస్ క్రీడాకారులకు క్రీడల ముగింపు రోజున బహుమతి ప్రధానం చేయడంతో పాటు వచ్చే నెలలో కరీంనగర్ లో నిర్వహించబడే రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడ పోటీల్లో పాల్గొంటారు. ఈ క్రీడా పోటీలను అత్యధిక సంఖ్యలో ప్రజలు తిలకించి పోలీస్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఈ క్రీడలను విజయవంతం చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ తెలిపారు.

